అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

ములుగురూరల్, జూలై 20 : అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో వేగంపెంచి త్వరగా పూర్తి చేయాలన్నారు. అవసరమైతే అదనపు వర్కర్లతో షిఫ్టుల వారీగా పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి, అధికారులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చే రహదారి పనులను సైతం పూర్తి చేయాలన్నారు. మెడికల్ కాలేజీలో మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలు వచ్చే అవకాశం ఉన్నందున కాలేజీకి కావాల్సి ఏర్పాట్లను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఆర్‌అండ్‌బీ ఏఈ రాకేశ్ తదితరులు ఉన్నారు.

కళాశాలపనులను పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- వరద సహాయ చర్యల పరిశీలన

మహదేవపూర్/ పలిమెల, జూలై 20 : భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి మహదేవపూర్ మండలం పెద్దంపేట, పలిమెల మండలం అంబట్‌పల్లి, మండలంలోని దమ్మూరు గ్రామంతో పాటు వరద ముంపు గ్రామాల్లో వరద సహాయక చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పెద్దంపేట గోదావరి నది ప్రవాహాన్ని పరిశీలించి జిల్లా విపత్తు నిర్వహణ బృందం సభ్యులతో నదిలో బోట్‌లతో ట్రయల్ రన్ చేపట్టారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న పెద్దంపేట వాగును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గిరివికాస్ పథకం ద్వారా బోర్లు మంజూరు చేసినప్పటికీ త్రిఫేజ్ కరెంట్ సరఫరా లేదని, ప్రభుత్వ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారని దమ్మూరు గ్రామస్థులు కలెక్టర్‌కు విన్నవించారు. సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పలిమెల మండలకేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రూ.65లక్షలతో సమీకృత కార్యాలయాల సముదాయల నిర్మాణం, రూ.1.43 కోట్లతో పీహెచ్‌సీ భవన నిర్మాణానికి టెండర్లు పిలిచామని త్వరలోనే ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ భారీ వరదల కారణంగా విపత్తును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. వరదలతో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లాలో 10 మంది ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందితో వాటర్ బోట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారి వెంట కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ రాజ్ డీఈఈ సాయిలు, పలిమెల తహసీల్దార్ హేమ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సైలు పవన్‌కుమార్, తమాషారెడ్డి, పవన్, జీపీ కార్యదర్శులు సృజన్, మహేశ్, సిబ్బంది ఉన్నారు.

ములుగు డీఎంహెచ్‌వోకు హర్యానా గవర్నర్ అభినందన

ములుగు, జూలై 20 (నమస్తే తెలంగాణ) : డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య పనితీరుకు ముగ్ధులైన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం అభినందనలు తెలిపారు. పలు దిన పత్రికల ద్వారా అప్పయ్య అంకితభావంతో పనిచేసిన తీరు తెలుసుకొని గవర్నర్ కార్యాలయం ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. అప్పయ్య ఇటీవ ల కాలి నడకన 32 కిలో మీటర్లు ప్రయాణించి గుట్టలు ఎక్కుతూ వాగులు దాటుతూ పెనుగోలు గ్రామంలోని 11 గిరిజన కుటుంబాలకు మందులు, దోమ తెరలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇది చూసిన గవర్నర్ అప్పయ్యతో ఫోన్‌లో మాట్లాడారు. గిరిజనుల జీవన స్థితిగతులు, రోజు వారీ సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. తన ప్రయాణంలో చోటు చేసుకున్న సంఘటనలను అప్ప య్య గవర్నర్‌కు వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

RENT/ LEASE

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-318972

PLOT FOR SALE

★వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327684

WANTED

★కేంద్ర ప్రభుత్వం సంస్థ LIC యొక్క SBA Officeలో పని చేయుటకు Office Assistant (Female Above 21 Yrs.) కావలెను. (అ: డిగ్రీ ఆపైన M/F). సంప్ర: 9440120885, 8341666341.
NTW-00

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, స్పైనల్ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-11867

CHANGE OF NAME

★I, **RAFIYA BEGUM, W/o. MOHAMMED MAHABOOB,** R/o. H.No. 11-23-1794, Ekashila Nagar, LB Nagar, Warangal Dist.-506002, T.S., India, have Changed my name to **RAFIYA** and solemnly declare.
NTW-00

CHANGE OF NAME

★I, the undersigned **POLU SHANKARAIAH** (New Name), previously called **POLU SHANKAR** (Old Name), R/o. H.No, 11-12-554, O-City, Near Venkatrama Theater, Warangal Dist. 506002. T.S., India, and solemnly declare.
NTW-17160

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కాటారం: పోతుల్‌వాయి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బొర్రవాగు

తాడ్వాయి : రోడ్డుకు అడ్డంగా కూలిన వృక్షాన్ని తొలిగిస్తున్న పోలీసులు

మంగపేట : మంగపేట వద్ద గోదావరి ప్రవాహం

మహాముత్తారం : వరద ఉధృతిని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

ముసురేసింది..

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో ఎడతెరిపిలేని వాన
- లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధం
- నీట మునిగిన పంట పొలాలు
- ఉప్పొంగిన వాగులు
- నిలిచిన రాకపోకలు
- సహాయక చర్యలు చేపట్టిన పోలీస్, రెవెన్యూ అధికారులు

వెంకటాపూర్ : నీట మునిగిన పంట పొలాలు

కాటారం/మహదేవపూర్/మహాముత్తారం/ ఏటూరునాగారం/ తాడ్వాయి/ వాజేడు/ మంగపేట/ వెంకటాపూర్, జూలై 20: ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో గురువారం రాత్రి నుంచి శుక్రవారం సాయంత్రం వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమవడంతో పాటు జనజీవనం స్తంభించింది. చెరువులు, కుంటలు మత్తళ్లు పడుతున్నాయి. వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పరివాహక ప్రాంతాల్లోని పంట పొలా లు నీట మునిగాయి. పలు చోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడడంతో రాకపోకలకు అంతరాయమేర్పడింది. గోదావరి నదికి వరద పోటెత్తుతున్నది. అధికారులు వరదను పర్యవేక్షించడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి సహాయక చర్యలు చేపడుతున్నారు. కాటారం మండలం శంకరంపల్లి గ్రామంలో కే శ్రీనివాస్, చల్ల తిరుపతి ఇండ్లు దెబ్బతిన్నాయి. గుమ్మళ్లపల్లిలో మైసమ్మ కుంట తూముకు బుంగ పడింది. గుండ్రాత్‌పల్లి, దామెరకుంట, బొప్పారం, శంకరాంపల్లి, గోపాల్‌పూర్ గ్రామాల్లో పంట నీటమునిగింది. దామెరకుంట, మల్లారం, గంగపురి, గుండ్రాత్‌పల్లిలో పెద్ద వాగు ఉప్పొంగడం తో వందల ఎకరాల్లో పత్తికి తీవ్ర నష్టం వాటిల్లింది. గంగారం అలుగువాగు, పోతుల్‌వాయి బొర్రవాగు, ఒడిపిలవంచ బండల వాగు, మల్లారం అలుగువాగు భారీ వర్షానికి పొంగి పొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. సీఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య వాగుల వద్ద పరిస్థితిని సమీక్షించారు. ప్రవా హం ఉన్నప్పుడు ఎవరూ దాటకుండా కట్టడి చేసేందుకు సిబ్బందిని నియమించారు. జాదురావుపేట, ఒడిపిలవంచ మధ్యలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వంతెన వద్ద రోడ్డు కోతకు గురైంది. తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ వెంకన్న సిబ్బందితో వెళ్లి మట్టితో పూడ్చారు. కాటారంలో వర్షపు నీరు జనావాసాల్లోకి చేరుతుండటంతో పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్ జేసీబీ సాయంతో నీటిని కాలువల్లోకి మళ్లించారు. మహదేవపూర్ మండలం సూరారం చెరువు మత్తడి పోస్తున్నది. బ్రాహ్మణపల్లి, ఎడపల్లి లోలెవన్ రహదారిపై భారీగా వరదతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మహదేవపూర్‌లోని చేనేత కార్మికుడు గొంద్రాల రాజేశ్ ఇంటి గోడ కూలి మగ్గంపై పడడంతో నష్టం జరిగింది. పెద్దంపేట, కుదురుపల్లి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గ్రామాల్లో వరద పరిస్థితిని తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో ప్రసాద్ పర్యవేక్షించారు. మహాముత్తారం మండలంలోని కాజ్‌వేల వద్ద వరద ప్రవాహాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. కాజ్‌వేల వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఎస్సై మహేందర్ కుమార్‌కు సూచించారు. ఏటూరునాగారం మండలం చిన్నబోయిన పల్లి-తాడ్వాయి మధ్యలోని జాతీయ రహదారిపై చెట్టు కూలడంతో శనివారం తెల్ల వారుజామున ట్రాఫిక్ జాం అయింది. ఎస్సై తాజుద్దిన్ ఆధ్వర్యంలో చెట్టును తొలగించి రూట్ క్లియర్ చేశారు. దొడ్ల, ఏటూరునాగారం, ఎలిశెట్టిపల్లి సమీపంలోని వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మంగపేట మండలం కమలాపురం ఇన్‌టేక్ వెల్, మంగపేట పుష్కరఘాట్ వద్ద గోదావరి తీరాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. తాడ్వాయి మండలం తాడ్వాయి-మేడారం దారిలో భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. మేడారంలోని జం పన్నవాగుకు ఉధృతంగా ప్రవహిస్తున్నది. వర్షం ఇలాగే కొనసాగితే నేడో రేపో వంతెనలపై నుంచి నీరు వెళ్లే అవకాశం ఉంది. జంపన్నవాగు పరివాహక ప్రాంత సమీపంలోని ముంపు గ్రామా ల్లో శనివారం అధికారులు పర్యటించారు. మండల ప్రత్యేకాధికారి అల్లెం అప్పయ్య, తహసీల్దార్ రవీందర్ ఎల్బాక, పడిగాపురం, ఊ రట్టం, మేడారం గ్రామాల్లో పర్యటిస్తూ వాగు ప్రవాహాన్ని పరిశీలించారు. ఎల్లాక, ఊరట్ట-మేడారం, ఎల్బాక-నార్లాపురం గ్రామాల మధ్యలోని లోలెవల్ కాజ్‌వేల పైనుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుందని రాకపోకలు కొనసాగించవద్దని, ప్రజలను హెచ్చరించేలా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వారివెంట ఎంపీవో శ్రీధర్‌తో పాటు గ్రామస్థాయి అధికారులు ఉన్నారు. వెంకటాపూర్ మండలంలోని మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుండంతో పాలంపేట-లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య, వెల్తుర్లపల్లి-నారాయణగిరిపల్లి మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముంపు ప్రాంతాలు, వెల్తుర్లపల్లి గ్రామంలోని మోరంచవాగును ములుగు డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై సతీశ్ పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఇద్దరు కానిస్టేబుళ్లను కాపలా ఉంచారు. వాజేడు మండలం పేరూరు వద్ద శనివారం సాయంత్రం ఐదు గంటలకు గోదావరి 13.140 మీటర్లు(43) అడుగులకు చేరుకుందని సీడబ్ల్యూసీ అధికారు తెలిపారు. శుక్రవారం 36 అడుగులు ఉన్న నదీ ప్రవాహం ఒక్కసారిగా 43 అడుగులకు చేరుకుంది. దింతో పేరూరు, వాజేడు, పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతున్నది. ప్రాజెక్టు ముందు భాగంలోని మట్టికట్టకు వద్ద బుంగపడడంతో పాటు ప్రధాన కాలువ సైతం మధ్యలో కోతకు గురైంది. సందర్శించిన మండల అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, నాయబ్ తహసీల్దార్ రహూల్ చంద్ర వర్మ, గిర్దావర్ కుమరస్వామి, రెవెన్యూ సిబ్బంది కుందమల్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : కూలిపోయిన చేనేత కార్మికుడి ఇల్లు

అత్యవసర సేవలకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం

భూపాలపల్లి, ములుగు కలెక్టర్లు రాహుల్ శర్మ, దివాకర

ములుగు, జూలై 20 (నమస్తే తెలంగాణ)/ భూపాలపల్లి రూరల్, జూలై 20 : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు ములుగు కంట్రోల్ రూమ్‌లో 18004257109గల టోల్ ఫ్రీ నంబర్‌కు, ఏటూరునాగారం కంట్రోల్ రూమ్‌లోని 6309842395, 08717-293246 నంబర్లకు, భూపాలపల్లి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో 9030632608, 18004251123 నంబర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్లు రాహుల్ శర్మ, టీఎస్ దివాకర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి తీర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున అన్ని ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయడంతో నదీ ప్రవాహం పెరుగుతున్నదన్నారు. కాళేశ్వరం పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు, వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్లొద్దని, పశువులను మేతకు వదలొద్దని, జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దన్నారు. అటవీ ప్రాంతాలలో ఉండే జలపాతాలను సందర్శించేందుకు వెళ్లవద్దని సూచించారు. అధికార యంత్రాంగానికి ప్రజలు, యువత సహకరించాలని కోరారు.

సహాయక చర్యలకు యంత్రాంగం సిద్ధం

భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉంతని ములుగు ఎస్పీ శబరీష్ అన్నారు. లోతట్టు ప్రాంతాలలో సహాయ చర్యలు అందించేందుకు పోలీస్ శాఖ అధికారులు విపత్తు, నిర్వాహక బృందం సిద్ధంగా ఉందని, ప్రజలు అత్యవసర సహాయానికి 100కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.

జిల్లాలో 25.8 మిల్లీ మీటర్ల వర్షపాతం

జిల్లాలో శనివారం ఉదయం 8:30 గంటల వరకు 25.8 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహదేవపూర్ మండలంలో 21.8 మిల్లీ మీటర్లు, మహాముత్తారం 26.8, పలిమెల 2.4, కాటారం 31.4, మల్హర్‌రావు 23.2, టేకుమట్ల 29.4, మొగుళ్లపల్లి 19.2, చిట్యాల 36, రేగొండ 40.4, గణపురం 32.8, భూపాలపల్లి మండలంలో 21.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

ములుగు జిల్లాలో..

ములుగురూరల్ : ములుగు జిల్లాలో శనివారం 39.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మండలంలో 21.4 మి.మి, గోవిందరావుపేట 28.6, వెంకటాపూర్ 32, ఏటూరునాగారం 46.8, తాడ్వాయి 29.4, కన్నాయిగూడెం 24.2, వాజేడు 39.2, మంగపేట 60 మి.మీ వర్షపాత నమోదు కాగా వెంకటాపురం(నూగూరు) మండలంలో అత్యధికంగా 75.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

కాటారం, జూలై 20 : మండలకేంద్రంలోని గారెపల్లిలో ధర్మూలా వెంకటమల్లు(38) శనివారం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామంజపూర్‌కు చెందిన వెంకటమల్లు గారెపల్లిలో భవన నిర్మాణ పనులు చేసేందుకు ఆరు నెలల క్రితం వచ్చి ఆద్దె గదిలో ఉంటున్నాడు. వెంకటమల్లు భార్య ఏడాదిన్నర క్రితమే ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా ఇద్దరు పిల్లలు అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నారు. భార్య మృతి, పిల్లలు దూరంగా ఉంటున్నారని నిత్యం మనోవేదనకు గురయ్యేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అద్దె ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదాలు జరిగే చోట స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

ములుగురూరల్, జూలై 20 : రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తామని డీఎస్పీ రవీందర్ అన్నారు. శనివారం ఆయన సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావుతో కలిసి మండలంలోని మల్లంపల్లి, పందికుంట, ఇంచర్ల వద్ద జాతీయ రహదారిని పరిశీలించారు. ప్రమాదాలు జరిగే చోట సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సైన్‌బోర్డు లు, రంబుల్ స్టిక్స్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ ద్వారా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ములుగురూరల్, జూలై 20 : ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లతో పాటు సస్పెక్టులకు, కేడీలకు, డీసీలకు డీఎస్పీ రవీందర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరస్తులు మళ్లీ గొడవల్లో తల దూర్చితే పీడీ యాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సత్‌ప్రవర్తనతో ఉంటూ నేరాలు చేయకుండా ఉండాలని సూచించారు. సీఐ శంకర్, ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు క్రీబాకారుడు ఎంపిక


శివాజీ

ములుగురూరల్, జూలై 20 : ఎంఎల్ జయసిం హా స్పోర్ట్స్ ఫౌండేషన్‌కు మల్లంపల్లికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు శివాజీ ఎంపికయ్యారు. అండర్-19 విభాగంలో క్రికెట్‌లో శిక్షణ పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 15 మంది క్రీడాకారులు ఎంపిక కాగా, అందులో శివాజీకి చోటు దక్కింది. ఈ మేరకు ములుగు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు దనసరి సూర్యతో పాటు ములుగు జిల్లా క్రికెట్ కోచ్ సందీప్‌నేత్రలు శివాజీకి అభినందనలు తెలిపారు

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు పనుల పరిశీలన

గణపురం, జూలై 20 : మండలంలోని గాంధీనగర్ శివారులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు పనులను శనివారం కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరిశీలించారు. పార్కు ఏర్పాటు చేసే స్థలంలో జరుగుతున్న లెవలింగ్ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైలారం గుట్టపై ఉన్న మల్లికార్జున స్వామి దేవస్థానం స్థలాన్ని పరిశీలించారు. వారివెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఇండస్ట్రియల్ జీఎం రవి, వరంగల్ జోనల్ మేనేజర్ స్వామి, అధికారులు ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,కలెక్టర్

ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు ప్రారంభం

భూపాలపల్లి రూరల్, జూలై 20 : ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ అబీబ్ హుస్సేన్ అన్నారు. శనివారం సింగరేణి ఏరియా దవాఖానలో హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ దవాఖాన వైద్యులతో ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించగా జీఎం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపులో 45 ఏండ్లు పైబడిన మహిళా ఉద్యోగులు, కార్మికుల కుటుంబంలోని మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. శుక్రవారం వరకు 110 మంది మహిళలు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశలోనే వ్యాధి నిర్ధారణ చేయడానికి క్యాంపు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం నూతన టెక్నాలజీ ఉన్న డిజిటల్ ఎక్స్‌రే మిషన్‌ను జీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి ఏరియా దవాఖాన ఏసీఎంవో డాక్టర్ ఎస్ పద్మజ, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, సింగరేణి సేవా అధ్యక్షురాలు సయ్యద్ జామ బేగం, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ దవాఖాన డాక్టర్లు, సింగరేణి అధికారులు, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

ముత్తక్క కుటుంబాన్ని ఆదుకోవాలి

రహదారిపై ఏఎన్ఎంల ధర్నా

రాస్తారోకో చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

కాటారం, జూలై 20 : మహాముత్తారం రెండో ఏఎన్ఎం చీడం ముత్తక్క కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకొని రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రెండో ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీశ్ మాట్లాడారు. 17 ఏళ్లుగా రెండో ఏఎన్ఎంలు విధులు నిర్వర్తిస్తున్నా ప్రభు త్వం రెగ్యులరైజ్ చేయకుండా చోద్యం చూస్తున్నదన్నారు. తమ ప్రభు త్వం వస్తే రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు విస్మరించిందన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందిన రెండో ఏఎన్ఎం ముత్తక్క కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నా రు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో రెండో ఏఎన్ఎంలు సరళ, సామలత, పార్వతి, విజయ, సునీత, భారతి, సంధ్య, వెంకటమ్మ, స్వప్న, రజిత, అనసూయ, శ్రీలత, యాదలక్ష్మి, దీన, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గంజాయి తాగుతున్న 8 మంది అరెస్ట్

వాజేడు, జూలై 20 : గంజాయి సేవిస్తున్న 8 మందిని అరెస్టు చేసినట్లు వెంకటాపురం సీఐ బండారు కుమార్, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తెలిపారు. వారి కథనం ప్రకారం.. మండలంలోని పేరూరు పోలీసు స్టేషన్ పరిధి చంద్రుపట్ల గ్రామశివారులో కొంత మంది గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో అక్కడికి పోలీసులు వెళ్లారన్నారు. దీంతో ఎనిమిది మంది వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకొని విచారించినట్లు చెప్పారు. టేకులగూడెం గ్రామానికి చెందిన జువ్వ గణేశ్, భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కనుకునూరుకు చెందిన శివ రామకృష్ణ, శ్రవణ్‌కుమార్‌తో పాటు మరో